జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 14 | జనవరి | 2025 ◆ పేజీలు : 6

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో జనవరి 13 ప్రజా జ్యోతి:*

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని స్పీకర్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్కు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సోమవారం వినతి పత్రం అందజేశారు . శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని కలసి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం కరీంనగర్ లో జరిగిన సమీక్ష సమావేశంలో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి,సమస్యల పై చర్చించే సందర్భంలో ఎమ్మెల్యే హక్కులను భంగం కలిగించి నన్ను అడ్డుకొని,దుర్భాషలు మాట్లాడి, భౌతికంగా దాడి చేసి హక్కులకు భంగం కలిగించారని , ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు .స్పందించిన స్పీకర్ సమీక్ష సమావేశం నివేదిక తీసుకొని చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు సంజయ్ కుమార్ పేర్కొన్నారు.





# సంక్రాంతి పండుగలో... ముగ్గు విశిష్టత

6 లో..



# సుందరగిరిలో వైభవంగా శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణం

3 లో..




# పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే పదవి రద్దు చేసి ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటించాలి

2 లో..

# ఉర్దూ పాఠశాల కాంపౌండ్ వాల్, వాష్ రూమ్ ల నిర్మాణానికి చొరవ చూపాలి



**కోరుట్ల, జనవరి 13, ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని హాజీపూర్ రెండవ వార్డ్ లోని ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో కాంపౌండ్ వాల్, వాష్ రూమ్ ల నిర్మాణానికి చొరవ చూపాలని కోరుట్ల ఏఎంసి డైరెక్టర్ అబ్దుల్ వాసిద్, హాజీపూర 02,వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ ముస్బిత్, 15,వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎండి నజ్జులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులను కోరారు. ఈ మేరకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమ్మాయిలు 40, అబ్బాయిలు 39, మొత్తం 79 మంది విద్యార్థులు చదువుతున్నారని, ముఖ్యంగా పాఠశాల ముగిసిన సమయం తర్వాత లోకల్ అబ్బాయిలు గుట్కా, సిగరెట్ , బీర్ లు తాగుతూ క్లాస్ రూమ్ లను పాడు చేస్తున్నారని తెలిపారు. గుట్కా తింటూ గోడల పైన ఉమ్మేతు, బీర్లు తాగుతూ క్లాసు రూమ్ లోనే బాటిల్ లో వదిలేయడం జరిగిందన్నారు. కావున సమస్యను త్వరగ పరిష్కరించగలరని కోరారు.

# చెడును మంటల్లో వేసి జీవితంలోకి క్రొత్త వెలుగులు ఆహ్వానించడమే భోగి





**జగిత్యాల, జనవరి13, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల పట్టణంలో వాడ వాడల్లో ఘనంగా బోగీ ఉత్సవాలు జరుపుకున్నారు ఈ భోగి రోజున ఊరు వాడ తెల్లవారుజాముననే మేలుకొని బోగీ మంటలు వేశారు ఈ భోగి మంటలు వేయడం అనేది ఆనవాయితీగా ఉన్న దీని వెనుక శాస్త్రీయ కోణం ఉంది అని లక్ష్మి నరసింహా స్వామి ఉపసాకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యులు ఈ విధంగా తెలియ చేశారు దక్షిణాయానికి ఆఖరి పండగ రోజుగా భోగిని నిర్వహిస్తారు అలాగే ఇప్పటివరకు పడిన కష్టాన్ని భాదలని ప్రజలు అగ్నిదేవునికి సమర్పించి అందరూ సుఖ సంతోషాలను ఇవ్వాలని కోరుకోవడం ఈ బోగీ పండగ విశేషం అలాగే ఈ మంటలతో పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా సామాజిక బంధాలు బల పడతాయి, అందరూ ఒకే చోట చేరడంతో ఐక్యత పెరుగుతుంది ,చలి కాలంలో ఉష్ణోగ్రతలు పెంచడమే కాకుండా ఇంట్లోని చెత్తను నిర్మూలించుకొని బోగీ మంటలు ఇలా చేసిన తరువాత వచ్చిన బూడిద నుంచి పొటాషియం వంటి ఖనిజాలు మట్టికి అందుతాయి అలాగే ఈ మంటల్లో ఆవు పిడకలు కాల్చడం వల్ల సూక్ష్మ జీవులు నశిస్తాయి అని తెలిపారు.

# పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే పదవి రద్దు చేసి ఎన్నికల్లో పోటీ కి అనర్హుడిగా ప్రకటించాలి

### స్పీకర్ కు విజ్ఞప్తి చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల , జనవరి 13, ప్రజాజ్యోతి**



జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇతర అధికారులపై దౌర్జన్యం చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దుచేసి మరే ఎన్నికల్లో పోటీచేయకుండా అనర్హుడిగా ప్రకటించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు నిన్న కరీంనగర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్ కుమార్ పై దౌర్జన్యం చేసినటువంటి హుజురాబాద్ ఎమ్మెల్యే కు రాజకీయ పరిజ్ఞానం లేదని అతను అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో శాసన సభ్యులకు మాట్లాడే అవకాశం ఉంటుందని అభివృద్ధిని సమీక్ష చేసే అవకాశం ఉంటుందని కానీ అతను ఏ పార్టీకి చెందిన వ్యక్తి అతనికి మైక్ ఎందుకు ఇచ్చారు అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఉద్దేశించి కౌశిక్ రెడ్డి అనడం దౌర్జన్యం చేయడం అతనికి మైకెందు ఇచ్చారని అనడం విడ్డూరంగా ఉందని కనీస పరిజ్ఞానం కూడా లేనటువంటి వ్యక్తి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అని అన్నారు డిడిఆర్సి సమావేశంలో అభివృద్ధి విషయాలపై సమీక్ష చేయాలని కానీ పలానా రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తికే పలానా రాజకీయ పార్టీ శాసనసభ్యుడికి మాత్రమే మైక్ ఇవ్వాలని ఎక్కడ ఉండదని ఈ మాత్రం జ్ఞానం లేని వ్యక్తి శాసనసభ్యుడుగా అనర్హుడని ఇతను శాసనసభ్యుడుగా కాకుండా వీధి రౌడీగా ప్రవర్తిస్తున్నాడని జువ్వాడి కృష్ణారావు అన్నారు హుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికల్లో అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి కోవర్ట్ రాజకీయాలు నేరపి బిఆర్ఎస్ లో ఎమ్మెల్సీ పదవి పొందినటువంటి కౌశిక్ రెడ్డి విషయం ప్రజలందరికీ తెలుసని 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో హుజురాబాద్ లో పోటీచేస్తూ తనకు ఓటు వేయకపోతే తాను తన కుటుంబ సభ్యుల ఆత్మహత్య చేసుకుంటామని నియోజకవర్గ ప్రజలను బ్లాక్ మెయిల్ చేశాడని ఈ విషయంలో కేసు నమోదు చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎం ఏ నయిం, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, ఏలేటి మహిపాల్ రెడ్డి, జిల్లా మైనారిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం ఏ వసి ఉర్ రహమాన్, తెడ్డు విజయ్ ,షకీల్, మాజీ కౌన్సిలర్ సోగ్రాభి ,కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, పసుల కృష్ణప్రసాద్, చిట్యాల లక్ష్మీనారాయణ ,ముక్కెర లింబాద్రి ,ఎం డి సోహైల్, ఎం డి రియాజ్, వసీద్, అయూబ్, ఎల్లల వెంకట్ రెడ్డి, బుస రాజేశ్వర్, సురేష్, సురకంటి సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై మూడు కేసులు నమోదు

**కరీంనగర్ క్రైం, జనవరి 13, (ప్రజాజ్యోతి ):**

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పలు సెక్షన్ల కింద కరీంనగర్ వన్ టౌన్ పీఎస్ లో మూడు కేసులు నమోదయ్యాయి. కరీంనగర్ ఆర్డీవో, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పీఏల ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద సోమవారం మూడు కేసులు నమోదు చేశారు. ఈ నెల 12న కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాలపై చర్చ జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సహా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మైక్ తీసుకుని మాట్లాడే ప్రయత్నం చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన కౌశిక్ రెడ్డి నువ్వు ఏ పార్టీ అంటూ సంజయ్ ను ప్రశ్నించారు. దమ్ముంటే కాంగ్రెస్ టికెట్ పై గెలవాలని సవాల్ చేశారు. దీంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. వాగ్వాదం కాస్తా ముదిరి ఇద్దరూ ఒకరిపై మరొకరు చేయి చేసుకున్నారు. మంత్రుల ఎదుటే కొట్టుకున్నారు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు కౌశిక్ రెడ్డిని కలెక్టరేట్ నుంచి బలవంతంగా బయటకు లాక్కెళ్లారు. వివాదం నేపథ్యంలో అక్కడంతా గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి, ఆర్డీవో, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పీఏల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశారు.

# 24 గంటల్లో చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన ధర్మపురి పోలీసులు

### నిందితురాలి రిమాండ్, కేసు వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ రఘు చందర్

**ధర్మపురి, జనవరి 13, ప్రజా జ్యోతి :**

24 గంటల్లో చైన్ స్నాచింగ్ కేసును ధర్మపురి పోలీసులు ఛేదించినారు. నిందితురాలినీ రిమాండ్ కేసు వివరాలను జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ వెల్లడించినారు. కేసు వివరాలలోకి వెళ్తే 11 జనవరి 25 రోజున ఉదయం 10:30 గంటలకు ధర్మపురి గ్రామానికి చెందిన కుక్కుస్తం చూడమ్మా ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తు తెలియని మహిళ తన ఇంటికి వచ్చి చూడమ్మా ను కత్తితో బెదిరించి తన మెడలో ఉన్న 2 తులాలు బంగారు గొలుసు ను దొంగిలించుకుని వెళ్ళినది. ఈ సంఘటన పై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ధర్మపురి పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితురాలు ధర్మపురి గ్రామానికి చెందిన గంట్యాల మానస(రాకేష్ భార్య)ను గుర్తించి, నిందితురాలును పట్టుకొని దొంగలించిన బంగారు గొలుసును రికవరీ చేసి ధర్మపురి సర్కిల్ ఇన్చార్జి మల్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నీలం రవి అరెస్టు చేసి నిందితురాలని రిమాండ్ కి తరలించడం జరిగింది. ఈ కేసు ను 24 గంటల్లో చేదించిన ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ రామ్ నర్సింహారెడ్డి, ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్, ధర్మపురి పోలీస్ స్టేషన్ సిబ్బంది ని ఎస్పీ అశోక్ కుమార్ ఐ పి యస్ అభినందించారు.

# మకర సంక్రాంతి ముగ్గుల పోటీలు

**రాయికల్, జనవరి 13, ప్రజాజ్యోతి**

రాయికల్ మండల్, అల్లీపూర్ గ్రామంలో మకర సంక్రాంతి సందర్భంగా సోదరులు ఎంబారి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆడపడుచులచే ముగ్గుల పోటీలు నిర్వహించారు...ఇందులో భాగంగా గ్రామ మహిళలు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ళ వరకు అందరు ఈ పోటీలో పాల్గొన్నారు.. మహిళలు మాట్లాడుతూ...చాలా ఆనందంగా ఉంది మరియు మా మహిళల కోసం కూడా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉంది అని చెప్పారు...అల్లీపూర్ గ్రామ నాయకులతో కలిసి సోదరులు వెంకటేష్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ...పాల్గొన్న మహిళలలో మొదటి , ద్వితీయ , తృతీయ బహుమతులు అందజేశారు...వారితో పాటు పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహక బహుమతి అందించారు...ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు, మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి – వెంకటేష్ , వార్డు సభ్యులు ఎం.డి ముజాజ్ ,ఉరుమడ్ల పోచాలు, గ్రామ పెద్దలు ఎంబారి రమేష్, పునుగోటి వెంకటేశ్వర్ రావు, అనుమల్ల మహేష్, పొతు శ్రీనివాస్, అత్తినేని శంకర్, చిట్యాల భూమయ్య, మిట్టపెల్లి రాజేందర్, వేముల సతీష్, ముధాం గంగారాం, నామని లక్ష్మీనర్సయ్య, రాజా మహమ్మద్, బొమ్మకంటి సురేష్, రాజు, గణేష్, రాయుల్ల మల్లేష్ , అత్తినేని శంకర్, జాగిరి శేఖర్, అనుముల రాజ్ కుమార్, మహిళ నాయకులు సుతారి రోజా మరియు తదితరులు పాల్గొన్నారు.





## సుందరగిరిలో వైభవంగా...
# శ్రీగోదాదేవి రంగనాయకుల కళ్యాణం...





### పల్లకిలో ఉత్సవమూర్తులతో గ్రామంలో ఊరేగింపు..

### భక్తులకు మహా అన్నప్రసాదం ఏర్పాటు..

**చిగురుమామిడి, జనవరి 13 (ప్రజాజ్యోతి)**

మండలంలోని సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీగోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవం పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య అర్చకుల వేద మంత్రోత్సవాల మధ్య ఆలయ అధికారులు వైభవంగా నిర్వహించారు. అర్చకులు శేషం నరసింహ చార్యులు,శేషం నవీనచార్యులు ఆలయంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ప్రతిమలను అందంగా పూలమాలలతో అలంకరించి కళ్యాణానికి ముస్తాబు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకరించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయంలో మహా అన్నప్రసాదం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. అనంతరం కోలాట బృందంతో ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగించారు. ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య, జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత శ్రీనివాస్, ఆలయ డైరెక్టర్లు గందె రాజయ్య, పూల లచ్చిరెడ్డి,బంక గట్టుమల్లు యాదవ్,దుబాల శ్రీనివాస్, బూర వీరేశంలు కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూతురు విద్వాన్ రెడ్డి, రామోజు కృష్ణమాచారి,బొల్లబత్తిని మహేష్, బొల్లబత్తిని రాజు, బొల్లబత్తిని వెంకటేష్, బొల్లబత్తిని సంపత్, బొల్లబత్తిని దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

– రామగిరి ఎస్ఐ చంద్రకుమార్



**రామగిరి, జనవరి 13 (ప్రజాజ్యోతి):**

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను భాద్యతతో పాటించాలనీ రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ అన్నారు. సెంటినరీకాలనీలో రోడ్డుభద్రతవారోత్సవాల సందర్భంగా యమధర్మరాజు వేషధారణతో హెల్మెట్ ధరించనివారకీ ప్రమాదం పొంచి ఉందని తెలుపుతూ, హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారినీ అభినందిస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో విన్యూత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగిరి ఎస్సై చంద్రకుమార్ హాజరై, వాహన చోదకులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలను పాటించకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణమని, రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం వంటి వాటి వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి నిత్యం వార్తల్లో నిలుస్తున్నాయాన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు చాలావరకు హెల్మెట్ ధరించకపోవడం వలన జరుగుతున్నాయని కనుక ప్రతి ఒక్క వాహన చోదకుడు హెల్మెట్ ధరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, పట్టుబడితే వాహన యజమానిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అజాగ్రత్తలా వల్ల జరిగే ప్రమాదంతో కుటుంబం చిన్నభిన్నం అవుతున్నాయాన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, డాక్టర్.శరణ్య మారుతి యాదవ్, కళాదర్ రెడ్డి వీరితో పాటు పోలీసు సిబ్బంది శ్రీనివాస్, చంద్రమౌళి, రాజ్ కుమార్, క్లబ్ సభ్యులు శ్రీనివాస చారి, సురేష్ సింగరేణి యువ బలగం సభ్యులు క్రాంతి, సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.


## ఖని లో కనుల పండగలా గోదా కళ్యాణం



**గోదావరిఖని, జనవరి 13 (ప్రజాజ్యోతి)**

ధనుర్మాసం పురస్కరించుకొని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గోదా రంగ నాథ స్వామి కళ్యాణం కన్నుల పండుగలా జరిగింది.సోమవారం స్థానిక బస్టాండ్ సమీపంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో గోదాదేవి, రంగ నాథస్వామికి కళ్యాణం జరిపించారు.అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రతినిధులు అంబటి సంతోష్ రావు,గోశిక శ్రీనివాస్,పల్లెర్ల కృష్ణ ప్రసాద్,కోటేశ్వరరావు,మంటి శంకర్,కొజ్జా కొమురయ్య ,అచ్చ వేణు,ఎం రమేష్,నరేందర్ రెడ్డి,లక్ష్మణ్,వెంకటేశ్వర్లు,అంకిల సత్యనారాయణ,నరేష్‌రావు భక్తులు పాల్గొన్నారు.

## రేపు బేగంపేట ఉర్స్ ఉత్సవాలు



**రామగిరి, జనవరి 13 (ప్రజాజ్యోతి):**

బుధవారం నుండి బేగంపేట పిర్ పహాడీ బాబా ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం సాయంత్రం గంధం కార్యక్రమం జరగనుందని, అనంతరం ఊర్స్ ఉత్సవం రెండు రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు.

## కన్నుల పండువగా గోదా రంగనాయకుల కళ్యాణం



**రామగిరి, జనవరి 13 (ప్రజాజ్యోతి):**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలోని కళ్యాణ మండపంలో సోమవారం దనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదా రంగనాయకులకళ్యాణోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారి ఉత్సవ మూర్తుల విగ్రహాలను అలంకరించి వేదిక పై ఆశీనులను చేసి కళ్యాణోత్సవాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా, సంప్రదాయబద్ధంగా మంత్రోశ్చరణాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా రంగనాథస్వామిల కళ్యాణ విశేషాలను వేద పండితులు భక్తులకు ఆసక్తికరంగా వివరించారు. స్వామి వారి కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం వేదం పండితులు భక్తులకు ఆశీర్వాచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు సముద్రాల వేణుగోపాల చార్యులు, శ్రీనివాస చార్యులు, రామానుజంలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ లో ఘనంగా రంగనాయకుల స్వామి కళ్యాణం



**సుల్తానాబాద్ జనవరి 13 (ప్రజాజ్యోతి)**

సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ పెరిగేదిద్ద ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం గోదా రంగనాయకుల స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు.. పవిత్రమైన ధనుర్మాసం ని పురస్కరించుకొని ఈ నెల రోజులుగా వైష్ణవ ఆలయాల్లో తిరుప్పావై వ్రతపూజలు కొనసాగుతుండగా చివరి రోజున గోదా కళ్యాణం చేయడం ఆనవాయితీ . ఇందులో భాగంగా సోమవారం పెరిగేదిద్ద ఆంజనేయస్వామి ఆలయంలో చేరి ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల రామేశ్వర్ రెడ్డి విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో డైరెక్టర్ కత్తర్ల పోచమల్లు స్వరూప తదితరులు ఆధ్వర్యంలో గోదా కళ్యాణం నిర్వహించారు.. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో మెంగని చంద్రశేఖర్ రాధా, గుబ్డే సంతోష్ రేణుకా సాదుల సుగుణాకర్ గొట్టం మహేష్ కత్తర్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వచర్ల లో అంగరంగ వైభవంగా గోదాదేవి కల్యాణం

**రామగిరి, జనవరి 13 (ప్రజాజ్యోతి):**



మండలంలో గల కల్వచర్ల లోని ప్రాచీన శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా గోదాదేవి కల్యాణంమహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాగరాచార్యులు ఆధ్వర్యంలో వేణు ఆచార్యులు,రాజారాం పూజారుల సహకారంతో గోదాదేవి కల్యాణం కనుల విందుగా జరిగింది. మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొలిపాక లక్ష్మి సత్తయ్యలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు

**సుల్తానాబాద్ జనవరి 13 (ప్రజాజ్యోతి)**



భోగభాగ్యాల భోగికి మంటలతో సాదర స్వాగతం పలికారు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు. సంక్రాంతి సంబరాలు సందర్భంగా సోమవారం సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా భోగి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు ఆయిల రమేష్ మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే సిరులు తెచ్చే పండుగని, భోగభాగ్యాలు తెచ్చే పండుగ భోగి అని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ భోగి వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరగోని రవీందర్ గౌడ్ కొలిపాక రవీందర్ కొమురవెల్లి భాస్కర్ పెగడ పరుశురాం, కామణి వెంకటేశం, దర్శనాల రామచంద్రం, మల్లేశం, విజయ్, ఎల్లయ్య, చంద్రమౌళి, సిరిపురం రమేష్, తుమ్మ శ్రీకాంత్, కొమరవెల్లి శ్రీనివాస్, కందుకూరి కుమార్ తదితరులు ఉన్నారు

# ఖనిలో ఎల్ అండ్ టి చైర్మన్ దిష్టిబొమ్మ దహనం

**గోదావరిఖని, జనవరి 13, (ప్రజాజ్యోతి)**

ఎల్ అండ్ టి చైర్మన్ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యల ఐ ఎన్ టి యూ సి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిరసనగా సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో యూనియన్ నాయకులు కార్యకర్తలు ఎల్ అండ్ టి చైర్మన్ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కనీస వేతన సలహా మండల చైర్మన్,ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులు వారానికి 90 గంటలు పని చేయాలని,ఇంట్లో ఎంతసేపు భార్యల ముఖాలు చూస్తూ కూర్చుంటారని చేసిన వ్యాఖ్యలన తీవ్రంగా ఖండించారు. బాధ్యతాయుతమైన స్థాయిలో ఉండి ఇలా మాట్లాడడం సరికాదన్నారు.సగటు ఉద్యోగుల కన్నా 534 శాతం ఎక్కువ జీతం తీసుకుం టూ ఉద్యోగులకు మాత్రం మాములు జీతాలు ఇస్తూ వారానికి 90 గంటలు పని చేయాలని వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. దేశంలో కొన్ని కార్పొరేట్ సంస్థలు వాటి అధిపతులు బ్యాంకుల దగ్గర కోట్ల రుణం తీసుకొని ఎగ్గొట్టడమే కాకుండా అనేక అనేక రాయితీలు పొందుతూ కార్మికుల విషయం వచ్చే సరికి 90 గంటలు,70 గంటలు పనిచేయాలని ఇంట్లో ఎంతసేపు భార్యల మోకాలు చూస్తూ కుర్చుంటారని మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రతి ఉద్యోగి వారానికి 48 గంటలు పని చేయాలని చట్టం చెబుతుంటే చట్టా నికి విరుద్ధంగా వారానికి ఒకడు 70 గంటలు మరొకడు 90 గంటలు పనిచేయాలని వ్యాఖ్యలు చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. త్యాగాల పరితంగా రోజుకి 8 గంటల పని వేళల హక్కు సాధించామని,ఇప్పుడు కార్పొరేట్ ఉద్యోగులను మళ్లీ బానిసలుగా చేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి,సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి,జనరల్ సెక్రెటరీ వంగా లక్ష్మీపతి గౌడ్,జనరల్ సెక్రెటరీ వికాస్ కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్, వైస్ ప్రెసిడెంట్ సదానందం, రీజినల్ జనరల్ సెక్రెటరీ అరేపల్లి శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, అర్జిటు వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, ఐఎన్టీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ మోహన్, సెంట్రల్ సెక్రెటరీ నవీన్ కుమార్ బ్రాంచ్ సెక్రటరీలు గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్,నాయకులు శ్రీనివాస్,వెంకటేష్, రాకేశ్, బుచ్చిరెడ్డి, బర్ల మనోహర్, తాటి రాజయ్య, నహీం పాల్గొన్నారు.



## బిసి యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్ బ్యూరో, జనవరి 13, (ప్రజాజ్యోతి)**

బిసి యువజన సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా యువజన అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ నూతన సంవత్సర కేలండర్ ను హైదరాబాదులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, స్థానిక సంస్థల రిజర్వేషన్లు 20%నుండి 42 % పెంచాలని లేనిపక్షంలో రాష్ట్రంలో అగ్గి రాజేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఒకవైపు ఎన్నికలు సమీపిస్తున్నసమయంలో ప్రభుత్వం ఇంతవరకు రిజర్వేషన్లు పెంచకపోవడం బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందన్నారు.ఈ ప్రభుత్వం వైఖరి మార్చుకొని 42 శాతం రిజర్వేషన్ పెంచాలని లేనిపక్షంలో ఎక్కడికక్కడ ఆమరణ నిరాహార దీక్షలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీసీ హక్కులను కాల రాస్తే మొదలవుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి,రక్షక దళం చైర్మన్ ఉదయ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్,బీసీ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్,సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యామ్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**తిమ్మాపూర్ సిఐ కర్ర స్వామి.**



**కరీంనగర్ క్రైం,జనవరి 13, (ప్రజాజ్యోతి)**

గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గం లో నడవాలని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ర స్వామి సూచించారు.రామక్రిష్ణకాలనీకి చెందిన నలుగురు యువకులు భూతం శ్రీకాంత్, భూతం రాకేష్, కిన్నెర శ్రీనివాస్, కళ్లెం అజయ్ లు ఆదివారం సంక్రాంతి సీజన్-10 పేరిట రామక్రిష్ణకాలనీ లో వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన స్వామి మాట్లాడుతూ గ్రామాల్లోని యువత గంజాయి, మద్యం తో పాటుగా సోషల్ మీడియా కు అలవాటై విలువైన సమయాన్ని, జీవితాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి వ్యసనాలకు అలవాటై కేసులపాలైతే ఉద్యోగాలకు దూరమవుతారని అన్నారు.క్రీడలను ప్రోత్సహించే వివిధ పార్టీలకు చెందిన నాయకులకు అభినందనలు తెలిపారు.చెడు మార్గంలో వెళ్లే వాటికి కాకుండా మంచి మార్గం లో వెళ్లే వారికి ఆర్ధికంగా సహకరించాలని పేర్కొన్నారు.ఇటీవల సెంట్రల్ పోలీస్ ఉద్యోగం సాధించిన ఊబిది రాజ్ కుమార్ అనే యువకున్ని సిఐ స్వామి, ఎస్ఐ తాండ్ర వివేక్ ప్రత్యేకంగా అభినందించారు. 8 జట్లు పోటీల్లో పాల్గొంటున్నట్లు మ్యాచ్ రిఫరీ గా వ్యవహరిస్తున్న కిన్నెర వెంకటేష్ పేర్కొన్నారు.ప్రథమ, ద్వితీయ,క్రీడాకారులకు టీ షర్ట్ లు ఇతర బహుమతులతో పాటుగా వివిధ రకాల ఆర్థిక సహకారం అందించిన వారికి,ప్రోత్సాహకులకు టోర్నమెంట్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలుపుతూ, అతిధులుగా హాజరైన సిఐ, ఎస్ఐ లకు శాలువాలతో సన్మానం చేసారు.



## ఆలేటి ఎల్లవ్వ జాతర స్థలాన్ని పరిశీలించిన ఎసిపి, సీఐ

**కొడకండ్ల / (పాలకుర్తి), జనగామ, జనవరి 13 (ప్రజాజ్యోతి):**




పాలకుర్తి మండలం లోని బొమ్మెర గ్రామం, ఎల్లమ్మ గడ్డ తండా లో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఆలేటి ఎల్లమ్మ జాతర 13, 14, 15 తేదీలలో నిర్వహిస్తున్న నేపథ్యంలో సోమవారం వర్ధన్నపేట ఏసీపి అంబటి నరసయ్య,పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి లు జాతర స్థలాన్ని పరిశీలించారు.ఎల్లమ్మ గుడి పరిశీలించి పార్కింగ్ ఏరియా, బందోబస్తు కొరకు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ జాతరకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎస్ఐ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ముజీబ్ భాయ్ కి అయ్యప్ప స్వాములు సన్మానం



**రామగిరి, జనవరి 13 (ప్రజాజ్యోతి):**

మండలంలోని రత్నాపూర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం కల్వచర్లకు చెందిన బాబా మోటార్స్ యజమాని ఎండి ముజీబ్ భాయిని స్థానిక మాజీ ఎంపీటీసీ, అయ్యప్ప భక్తుడు ధర్మల రాజా సంపత్ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా సన్మానించారు. మతసామరస్యానికి ప్రతీకగా ముజీబ్ తనకు తోచిన విధంగా అయ్యప్ప, హనుమాన్, శివ భక్తులుకు, ఇతర భక్తులకు అన్న ప్రసాద వితరణకు నిధులు సహకరిస్తాడు. ఇదే క్రమంలో అయ్యప్ప స్వాములు ఇరుముడికి ఆయన హాజరు కాగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్,కాపరబోయిన భాస్కర్,మండల బీజేవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్,స్థానికులు వేగోలపు మల్లయ్య, సందవేణ కుమార్, దామేర శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్, కొండువేణు మాధవ్, దర్మల సాయి చరణ్, చిదురాల శివ శంకర వరప్రసాద్, మహేష్, బాద్రపు రంగయ్య, రాజన్న, మనిదీప్ ముక్కెర, మేకల రమేష్, బైన సతీష్, సుంక మధుకర్, సోమేష్, కార్తీక్, గుండయ్య ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడుకి అభినందనీయ సభ



**కోనరావు పేట, జనవరి 13 (ప్రజాజ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన మిర్యాల కార్ బాలాజీ ఇటీవలే భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండలం నూతన అధ్యక్షునిగా మిర్యాల కార్ ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికైన సందర్భంగా పార్టీ శ్రేణులు ధర్మారం గ్రామం నుండి కోనరావుపేట మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో అభినందనీయ సభను ఏర్పాటు చేసి బాలాజీని ఘనంగా సత్కరించారు.ఇట్టి కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు, మండల, జిల్లా పదాధికారులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదాల పై ప్రయాణికులకు అవగాహన

**సిఐ వరగంటి రవి**




**జమ్మికుంట, జనవరి 13 (ప్రజాజ్యోతి):**

జమ్మికుంట పట్టణంలో పట్టణ సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల గురించి ప్రయాణికుల కు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పేపర్లు, ఇన్సూరెన్స్ కచ్చితంగా ఉండేలా చూడాలని తెలిపారు.. ద్విచక్ర వాహనం త్రిబుల్ రైడింగ్ చేయకూడదని, మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దన్నారు. ఒకవేళ ఇస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు..

# రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ను ఘనంగా సన్మానించిన బీసి జాతీయ సంక్షేమ సంఘం నాయకులు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్

*కరీంనగర్ బ్యూరో, జనవరి 13, (ప్రజాజ్యోతి)*



బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య రెండవసారి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైనసందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం ఆర్. కృష్ణయ్యకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బీసీ యువజన సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు.జాతీయ బీసీసంక్షేమసంఘంరాష్ట్రప్రధానకార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఉద్యమాల సూర్యుడు అలుపెరుగని పోరాట యోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఈ నూతన సంవత్సరంలో బీసీ కులాలలో ఈ భోగి మంటలలో బీసీ కులాల కష్టాలన్నీభోగి మంటలలో వేసి బడుగు బలహీన వర్గాల జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని మకరసంక్రాంతి నుండి అందరి జీవితాల్లో సుఖశాంతులతో వృత్తి ఉద్యోగాలలో విజయవంతంగా సాగాలని అన్నారు.విద్యార్థులకు పెండింగ్లో ఉన్న బకాయి ఫీజు రియంబర్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణరాష్ట్రంలో 50శాతంకన్నాఎక్కువ గలజనాభాకలిగినబీసీకులాలకు కులగణ వెంటనేన పూర్తి చేసి వాటి వివరాలను బహిరంగపరచాలన్నారు. తెలంగాణప్రభుత్వంవెంటనేబీసీలకుస్థానిక సంస్థలఎన్నికలలోవిద్యాఉద్యోగులలో బీసీల వాటా 50% పైగా ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి కులగనన చేపట్టరాని కులాల గణాంకాల వాటి వివరాలు వెంటనే ప్రజలకు తెలియజేయాలని కోరారు. అదేవిధంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా రిజర్వేషన్లు కల్పించాలనికోరారు.లేనియెడల ప్రతి పల్లె నుండి పట్నం వరకు ఉద్యమాలు ఉవ్వెత్తున కొనసాగిస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్,బిసి యువజనసంఘంరాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి,రక్షక దళం చైర్మన్ ఉదయ్,కరీంనగర్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్. మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు గుంటి స్వరూప. యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీను. తదితరులు పాల్గొన్నారు

# కమిషన్లకు కక్కుర్తి పడి దోచుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే...

### 10ఏళ్లలో చేసిన రాచరికపు పాలనకు చర్చకు సిద్ధం...

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి మాటలు హాస్యస్పదం...

### కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా...

*కోనరావుపేట,జనవరి 13 (ప్రజాజ్యోతి):*



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్ లో ఎత్తిపోతల ద్వారా నీటిని నింపే విషయమై బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి ఫిరోజ్ పాషా రిజర్వాయర్ పై ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రాజెక్టులో 1 టీఎంసీ కంటే ఎక్కువ నీరు నిలువ ఉండాలనే ప్రతిపాదనలు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ప్రభుత్వముముందు పెట్టారని ఆన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్లో ఒక టీఎంసీ కంటే ఎక్కువ నీటిని నిల్వ ఉంచేందుకు మిడ్ మానేరు నుండి ఎత్తిపోతలతో ప్రాజెక్టులో నింపిందని, రెండు టీఎంసీలు నింపుతామని ఎప్పుడూ అనలేదన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్కపేట రిజర్వాయర్కు భూమి పూజ చేయలేదని మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు తుమ్ముడి శెట్టి నుండి మిడ్ మానేరులోకి నీరును తీసుకువచ్చి అక్కడి నుండి మల్కాపేటలో రిజర్వాయర్ను నిర్మించి నీటిని నింపాలనే ప్రతిపాదనలకు రంగం సిద్ధం చేశారని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కమిషన్ల కొరకే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి కోట్ల రూపాయలను దండుకున్నారని ధ్వజమెత్తారు. పదేళ్ల బిఆర్ఎస్ రాజరికపు పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. మల్కపేట రిజర్వాయర్ ను నిర్మించిన కాంట్రాక్టర్ కు బిఆర్ఎస్ ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుండా ఆపిన 75 కోట్ల రూపాయలను ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పించిన ఘనత వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కే దక్కిందని అన్నారు. గడిచిన బిఆర్ఎస్ పాలనలో వేములవాడ నియోజకవర్గంలో ప్రజా ఆరోగ్యానికి అండగా నిలిచేందుకు ఎల్ఓసిఅనేపదంఎప్పుడువినిపించలేదని ఆన్నారు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపైన కమిషన్ వసూలు చేసిన ఘనత బిఆర్ఎస్ నాయకులదేనని, అలాంటి వారు ప్రజా ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై మాట్లాడే నైతిక హక్కు వారికి లేదన్నారు. మండలంలో ఒక డబుల్ బెడ్ రూమ్ నుకూడా నిర్మించలేని బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధిపై మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఈకార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, డైరెక్టర్లు అజీమ్ పాషా అప్పల నాగభూషణం,మాంధాల లింబయ్య నాయకులు చేపూరి గంగాధర్,గొట్టే రుక్మిణి,బొర్రా రవీందర్, లక్మారెడ్డి, పెంతల శ్రీనివాస్,సదానందం, కరెడ్ల రమేష్ రెడ్డి, దర్ర రవి,విరవేని తిరుపతి యాదవ్,మంగిలిపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు



*కొడిమ్యాల,జనవరి 13,(ప్రజాజ్యోతి):*

మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో సోమవారం భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ యువజన సంఘం నాయకులు లింగాల అజయ్ ఆధ్వర్యంలో యువత పెద్దఎత్తున భోగిమంటలు వేసి పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కట్ల చిరంజీవి, పెంట లక్ష్మణ్, కొత్తూరి సతీష్, సురేష్, నరేష్, దేవయ్య, అశోక్, మల్లేశం, మనోజ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం

*రాయికల్, జనవరి 13, (ప్రజా జ్యోతి)*



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని అల్లీపూర్ గ్రామంలోగల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో బాలె అరుణ ఈశ్వరయ్య,మాజీ సర్పంచ్ బాలె శోభ రాణి,మాజీ ఎంపీటీసీ బాలె చంద్రశేఖర్,మాజి ఎంపీటీసీ వెంకటేశ్వర్లు విజయలక్ష్మి, అజయ్ ,సుధీర్,గోపి కృష్ణ,ఆలయ పురోహితులు అంగడి భువనేశ్వర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిషేదిత పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు

*కొడకండ్ల / జనగామ, జనవరి 13 (ప్రజాజ్యోతి ):*

ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్మితే కేసు నమోదు చేస్తామని కొడకండ్ల ఎస్సై చింతరాజు సోమవారం హెచ్చరించారు. మండలంలోని మైదం చెరువు తండాలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న జాటోతు సరిత అనే మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## క్రీడలతో శారీరక,మానసిక దృఢత్వం

### చొప్పదండి ఏయంసి చైర్మన్ కొత్తూరి మహేష్

### క్రీడాకారులకు టీషర్ట్స్ వితరణ




*కొడిమ్యాల,జనవరి 13,(ప్రజాజ్యోతి):*

క్రీడలు దేహదారుఢ్యానికి,మానసిక ఉల్లాసానికి,ఆరోగ్య పరిరక్షణకు దోహదపడతాయని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ సూచించారు.సోమవారం మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్ లో క్రికెట్ క్రీడాకారులకు 12 వేల రూపాయలు విలువ గల టీషర్ట్స్ స్పాన్సర్ చేసి తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. భద్రాచలంలోని యురేనియం సెంట్రల్ ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నమెంట్ లో ఈ క్రీడాకారులు ఆరు టీ 20 మ్యాచులు ఆడనున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ క్రీడల వల్ల వివిధ గ్రామాల క్రీడాకారుల మధ్య స్నేహభావం పెరుగుతుందని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. పట్టుదల,శ్రద్ధ అనేది క్రీడల వల్ల అలవడతాయని తద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.గతంలో కూడా ఎంతో మంది క్రీడాకారులకు టీషర్ట్స్, వివిధ రకాల క్రీడా పరికరాలు అందించి నేటి యువతకు కొత్తూరి మహేష్ ఆదర్శంగా నిలుస్తున్నాడు. కార్యక్రమంలో రాపర్తి లక్ష్మణ్,సామ సురేందర్ రెడ్డి,పిడి డేవిడ్ సన్,నాగార్జున,శేఖర్,నితిన్ రెడ్డి, చిరంజీవి,సురేష్, నిఖిల్ పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు, లక్ష డప్పుల సన్నహక సదస్సు



*మల్లాపూర్ డిసెంబర్ 13,ప్రజాజ్యోతి:*

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్లో వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి పిలుపునిచ్చినసందర్భంగా కళాకారుల జిల్లా అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో మాదిగ కుల సంఘ సభ్యులను కలిసి ఫిబ్రవరి 7న జరిగే కార్యక్రమానికి కుల సభ్యులు ప్రతి ఒక్కరు చంకన డప్పు వేసుకొని హైదరాబాదు రావాలని తెలిపారు.ఈ సందర్భంగా కమిటీని వేయడం జరిగింది. 30 ఏళ్లుగా జరుగుతున్నటువంటి సామాజిక న్యాయ పోరాటానికి మద్దతుగా నిలిచినటువంటి బిసి, ఓసి, ఎస్టి మేధావులకు కళాకారులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్ర రమేష్,కోరుట్ల పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మోర్తాడ్ రాజశేఖర్, అంబేద్కర్ సంఘాల మేడిపల్లి మండల అధ్యక్షుడు బంగారు దీపక్, కోరుట్ల మండల మాదిగ కుల సంఘాల అధ్యక్షుడు ఎర్ర శంకర్, చిట్టాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కడకుంట్ల సాయన్న, ధోనిపాల నరేష్, తొర్తి హనుమంతు, కడకుంట్ల రాజం, తొర్తి హరీష్ సింగారపు అభిషేక్ మరియు మాదిగ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగలో ముగ్గు విశిష్టత

## హిందూ ధర్మంలో ముగ్గుకున్న ప్రాధాన్యత ఏమిటి? ఏ ముగ్గును ఎక్కడ, ఎప్పుడు వేయాలి

*జగిత్యాల బ్యూరో, జనవరి 13, (ప్రజా జ్యోతి)*





ముగ్గులు చాలా అంతర్యాలు ఉన్నాయి అవి ఎలాగంటే ఇంటిగడప, గేటు ముందుముగ్గులో భాగంగాగీసేరెండు అడ్డగీతలు వేస్తే ఇంటిలోనికి దుష్టశక్తులను రాకుండా నిరోధిస్తాయి అని ఇంట్లో ఉన్న లక్ష్మీదేవి బయటకు వెళ్ళకుండా చూస్తాయి.ముగ్గువేసిదానికి నాలుగువైపులారెండేసిఅడ్డగీతలుగీస్తే అక్కడ శుభాకార్యాలు, మంగళకరమైనపనులుజరుగుతున్నాయనిగుర్తు. పండుగల సమయంలో ఈ విధంగా ఖచ్చితంగా వేయాలి. ఏ దేవతపూజ చేస్తున్నా దైవాన్ని ఉంచే పీట మీద మధ్యలో చిన్న ముగ్గు వేసినా, నాలుగు వైపులా రెండేసి గీతలను తప్పక గీయాలి. నక్షత్రం ఆకారం వచ్చేలా గీతలతో వేసిన ముగ్గు భూత, ప్రేత, పిశాచాలను ఆ దరిదాపులకు రాకుండా చూస్తుంది. అంతేకాదు, మనం వేసే పద్మాలు, చుక్కల ముగ్గులలో కూడా మనకు తెలియని అనేక కోణాలు దాగి ఉన్నాయి. అవి కేవలం గీతలే కాదు, యంత్రాలు కూడా. యంత్ర, తంత్ర శాస్త్ర రహస్యాలతో కూడి ఉండడం వలన మనకు హాని కలిగించే చెడ్డశక్తులను దరిచేరనీయవు. అందుకే ఏ ముగ్గునైనా తొక్కకూడదు. తులసి మొక్క దగ్గర అష్టదళపద్మం వేసి దీపారాధాన చేయాలి. యజ్ఞయాగాదులలో యజ్ఞగుండం మీద నాలుగు గీతలతో కూడిన ముగ్గులేయాలి. దైవకార్యలలో కూడా నాలుగు గీతలతో కూడిన ముగ్గులు వేయాలి. నూతన వధూవరులు తొలిసారి భోజనం చేసే సమయంలో వారి చుట్టుప్రక్కల లతలు, పుష్పాలు, తీగలతో కూడిన ముగ్గులు వేయాలి. దేవతా రూపాలను, ఓం, స్వస్తిక్, శ్రీ గుర్తులను పోలిన ముగ్గులు వేయకూడదు. ఒకవేళ వేసినా వాటిని తొక్కకూడదు. ఏ స్త్రీ అయితే దేవాలయంలోనూ, అమ్మవారు, శ్రీ మహావిష్ణువు ముందు నిత్యంముగ్గులువేస్తుందో, ఆ స్త్రీకి 7 జన్మలవరకు వైధవ్యం రాదని, సుమంగళిగానే మరణిస్తుందని దేవి భాగవతం, బ్రహ్మాండపురాణం చెబుతున్నాయి. పండుగ వచ్చిందా కదా అని, నడవడానికి చోటు లేకుండా వాకిలంతా ముగ్గులు పెట్టకూడదు. అంతేకాదండోయ్! మనం ముగ్గులు రోజు వేయలేక పేంట్ పెట్టస్తాం. దాన్ని ముగ్గుగా శాస్త్రం అంగీకరించదు. ఏ రోజుకారోజు బియ్యపు పిండితో ముగ్గు పెట్టాలి. అలా వేయడం వలన పక్షులు వచ్చి వరి పిండితో వేసిన ముగ్గుని కొంచం తింటాయి ఇలా తినడం మూలంగా జీవరశులకు ఆహారాన్ని సమకూర్చిన వారు అవుతారు. నిత్యం ఇంటి ముందు, వెనుక భాగంలో, తులసి మొక్క దగ్గర, దీపారాధన చేసే ప్రదేశంలో #ముగ్గు వేయాలి. ముగ్గు పాజిటివ్ / దైవ శక్తులను ఇంట్లోకి ఆకర్షిస్తుంది. ముగ్గులు ఒకప్పుడు సూచకాలుగా పనిచేసేవి. పూర్వం రోజూ సాధువులు, సన్యాసులు, బ్రహ్మచారులు ఇల్లిల్లూ తిరిగి బిక్ష అడిగేవారు. ఏ ఇంటి ముందైనా ముగ్గు లేదంటే ఆ ఇంటికి వెళ్ళేవారు కాదు. వారే కాదు అడ్డుక్కునేవారు కూడా ముగ్గు లేని ఇళ్ళకు వెళ్ళి అడ్డుక్కునే వారు కాదు. ముగ్గు లేదంటే అక్కడ అశుభం జరిగిందని గుర్తు. అందుకే మరణించినవారికి శ్రాద్ధకర్మలు చేసే రోజున ఉదయం ఇంటి ముందు ముగ్గు వేయరు. శ్రాద్ధకర్మ పూర్తైన వెంటనే, అది మధ్యాహ్నమైనా ముగ్గువేస్తారు. ముగ్గులు వెనుక సామాజిక, మానసిక, ఆరోగ్య, ఆధ్యాత్మికమైన అనేక రహస్య కోణాలు దాగి ఉన్నాయి. మన ఆచరించే ఏ ఆచారమూ మూఢనమ్మకం కాదు. మన ఆచార, సంప్రదాయాలన్నీ అనేకానేక అర్థాలు, పరమార్థాలతో కూడినవి.

## హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు, రిమాండ్ కు తరలింపు

*ధర్మపురి, జనవరి 13, ప్రజాజ్యోతి:*



12జనవరి 25 రోజున రాయపట్నం గ్రామస్తుడైనా కొసరి సత్తయ్య, అదే గ్రామానికి చెందిన లెక్కల శ్రీనివాస్ అనువారి మధ్య రాయపట్నం గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో మద్యం తాగుతున్నప్పుడు ఇద్దరి మధ్యగొడవకాగా, అది మనసులో పెట్టుకొని లెక్కల శ్రీనివాస్ తన ఇంటికి వెళ్లి ఇంట్లో ఉన్న రెండు కత్తులను తీసుకొని కోసరి సత్తయ్య ఇంటికి వెళ్లి అతనిని కత్తితో దాడి చేయగా అది చూసి కోసరి సత్తయ్య కుమారుడైన కోసరి రాకేష్ అడ్డుపడగా రాకేష్ ని కూడా కత్తుల తో దాడి చేశాడు. ఇద్దరికీ శరీర భాగాలపై రక్తపు గాయాలు అయినవి. గాయపడిన తండ్రి కొడుకులు ఇద్దరిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యుల సూచన ప్రకారం కరీంనగర్ ఆసుపత్రికి తరలించడం అయినది. కొసరి రాకేష్ భార్య అయిన దివ్య ఈ విషయం పై ధరఖాస్తు ధర్మపురి పోలీస్ స్టేషన్ లో ఇవ్వగా నిందితుడు లెక్కల శ్రీనివాస్ మీద హత్య యత్నం మీద కేసు నమోదు చేయటం జరిగింది. సోమవారం రోజు 13జనవరి 25 దర్యాప్తులో భాగంగా నిందితుడు అయిన లెక్కల శ్రీనివాస్ ను అదుపులోకి తీసుకొని దాడి లో ఉపయోగించిన రెండు కత్తులను స్వాదినం చేసుకొని నిందితుడిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరచగా న్యాయస్థానం నిందితుడికి రిమాండ్ విధించడం జరిగినది అని ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి ఉదయ్ కుమార్ తెలిపారు.

## భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టడంతో..

### గోదావరి నుండి కోనేరులోకి, చింతామణి చెరువులోకి నీళ్లను నింపండి

### –కమిషనర్ ను ఆదేశించిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



*ధర్మపురి, జనవరి 13, ప్రజాజ్యోతి:*

ధర్మపురిలో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టడంతో సోమవారం రోజు ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశంతో గోదావరి నుండి కోనేరులోకి, చింతామణి చెరువులోకి నీళ్లను నింపాలని మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించినారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి గోదావరిలో మోటర్ ను దింపించి సిబ్బంది సహకారంతో సోమవారం రోజు నీళ్లను కోనేరులోకి వదిలిపెట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చైర్పర్సన్ సంగి సత్యమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, సంగనభట్ల దినేష్, తరాల కార్తీక్, గుర్రాల సుధాకర్, వేముల రాజేష్ గారు జక్కు రవీందర్, పురాణపు కీరణ్మయి–సాంబు, ఆనంతుల లక్ష్మణ్, గరిగే రమేష్, వేముల రాజేష్ కౌన్సిలర్సు, వాటర్ సిబ్బంది ఎలక్ట్రిషన్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ శ్రీనివాసుల సేవా ట్రస్ట్ - జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో రక్తదాన పోస్టర్ విడుదల

*జగిత్యాల, జనవరి 13, (ప్రజా జ్యోతి)*



తెలంగాణ శ్రీనివాసుల సేవా ట్రస్ట్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో రెడ్డి ఫంక్షన్ హల్, కరీంనగర్ రోడ్ జగిత్యాల లో జరుగు తలసేమియా బాధిత పిల్లల కై ఏర్పాటు చేసిన మెగా రక్తదాన కార్యక్రమ పోస్టర్ ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు అది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఇట్టి కార్యక్రమం లో రాజేశుని శ్రీనివాస్, ఎఎస్ఐ అఫ్ పోలీసు జగిత్యాల, పిట్టల శ్రీనివాస్ రాఘువపట్నం, గుండి శ్రీనివాస్ శర్మ ధర్మపురి, పాత శ్రీనివాస్, జిడిగే శ్రీనివాస్, సూర శ్రీనివాస్ తదితర శ్రీనివాసు పేరున్నవారు పాల్గొన్నారు.

## 1981 మిత్రబృందం సభ్యులు 22సంవత్సరాలుగా చేస్తున్న సేవలను కొనియాడిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

*ధర్మపురి (జనవరి 13)ప్రజా జ్యోతి:*



162 వివేకానంద జయంతి సందర్భంగా 1981 మిత్రబృందం ఆధ్వర్యంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా విప్ మాట్లాడుతూ వివేకానందుడు గొప్ప స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. 1981 మిత్ర బృందం తో సంప్రదింపులు జరిపి విగ్రహాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. 1981 మిత్ర బృందం సభ్యులు 22 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాడిశెట్టి శ్రీనివాస్ రచించిన నువ్వు నేను గోదారి కవితా సంపుటి ఆవిష్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ధర్మపురి మండల అధ్యక్షు ఉపాధ్యక్షులు సంఘనబట్ల దినేష్, వేముల రాజేష్, మిత్రబృందం కన్వీనర్ జక్కు రవీందర్, మాడిశెట్టి శ్రీనివాస్, వోడ్నాల రాజన్న, రాజమల్లయ్య, రాములు, కిష్టయ్య, లక్ష్మీనర్సయ్య, శంకర్, కాశీనాథం పాల్గొన్నారు.

## నేటితో 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కొండగట్టు గిరి ప్రదక్షిణ

*జగిత్యాల రూరల్, జనవరి 13, (ప్రజా జ్యోతి)*



జగిత్యాల జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు గిరి ప్రదక్షణ చిలుకూరు శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరాం మహారాజ్ ఆధ్వర్యంలో నేటితో రెండు సంవత్సరాలు పూర్తయింది. రెండు సంవత్సరాల క్రితం భక్తులతో కలిసి ప్రతి పౌర్ణమి రోజున ప్రారంభించిన గిరిప్రదక్షిణ నిరంతరాయంగా నేటి తో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ప్రతి పౌర్ణమి రోజు సుమారు 3వందలమంది రామనామస్మరణతో 8 కిలోమీటర్ల మేర గిరి చుట్టూ కాలినడకతో భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సనాతన ధర్మం కోసం హిందూ శక్తి ఐక్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఆలయాల విశిష్టత ప్రతి ఒక్కరికి తెలిసేందుకు గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులతో పాటు శునకం కూడా మొత్తం అయిపోయే వరకు ప్రదక్షిణ చేయడం జరిగింది ఆవులకు మనము ఏమన్నా పదార్థాలు పెట్టినప్పుడు కవర్లో పెట్టి పెట్టవద్దని ప్రతి ఒక్కరి చేత కొండగట్టు ఆంజనేయస్వామి ముందు చేతులు ఎత్తి ప్రమాణం చేపియడం జరిగినది. ఈరోజు కార్యక్రమంలో శ్రీనివాస్ నామదేయుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ అందించారు. ప్రతి పౌర్ణమి రోజు గిరి ప్రదక్షణ నిరంతరాయంగా, నిర్విరామంగా జరుగుతుందని అర్చకులు ఆత్మారాం తెలిపారు.

